క్లుప్తంగా

ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రారంభం



నర్సంపేట రూరల్ : జయముఖి ఫార్మసి కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్ కుమార్ బుధవారం ప్రారంభించారు.జీపీ కార్యదర్శి రహీంపాష, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట : మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన కల్లెపు కరుణాకర్ తండ్రి కల్లెపు యాకయ్య ఇటీవల మృతి చెందాడు. జాగృతి పాఠశాలలో చదివిన తోటి మిత్రులు తమ వంతుగా సేకరించిన రూ.18వేల నగదును బుధవారం అందించారు. కొమురవెల్లి సందీప్, కంది రాజేష్‌రెడ్డి, గోపు జైపాల్‌రెడ్డి, దొడ్ల నవీన్, అజయ్, జనార్ధన్, రమేష్, రామకృష్ణ, ఎదురబోయిన వీరేంద్రనాథ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోప్ మృతి తీరని లోటు



నర్సంపేట : పోప్ ఫ్రాన్సిస్ మృతి క్రిస్టియన్లకు తీరని లోటని చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పోప్ ఆత్మకు విశ్రాంతి చేకూర్చాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫాదర్ నాగోతు బాల జోజి, సిస్టర్ ఆరోగ్యశౌరీ, అన్న మేరీ, రోజ్‌లీన, సుజాత, గుడి పెద్దలు కొండవీటి ప్రదీప్‌కుమార్, మల్లవరపు ఇన్నయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేసవి సెలవులు



సంగెం : ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో బుధవారం మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్ హాస్టల్, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఎస్టీ బాలుర వసతి గృహాల నుంచి విద్యార్థులు ఆనందంగా ఇళ్లకు బయలుదేరారు.

ప్రతిభ విద్యార్థులకు అభినందనలు

మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

ఒకేషనల్‌లో 'ఎస్ఆర్' ప్రభంజనం

నర్సంపేట : ఇంటర్మీడియట్ ఒకేషనల్ పరీక్ష ఫలితాల్లో నర్సంపేటలోని ఎస్ఆర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, లెక్చరర్స్‌ను కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్‌కుమార్ అభినందించారు.

15 గుంటలు..180 మొక్కలు

- పర్యావరణ రక్షణకు రిటైర్డ్ ఎంఈఓ కృషి
- ఆదర్శంగా నిలుస్తున్న మాలోత్ దేవా

హరితవనం..

చెట్లు, మొక్కల మధ్య అల్లుకున్న దేవా తన ఇంటిని హరితవనంలా తీర్చిదిద్దారు. స్వదేశీ, విదేశాలకు చెందిన రకరకాల పండ్లు, పూలు, ఔషధ మొక్కలతో కాలుష్యాన్ని దరిచేరనికుండా అలుముకున్న హరితవనం ఆ కుటుంబాన్ని ఆరోగ్యవంతులుగా నిలుపుతోంది.



దేవా ఇంటి ఆవరణలో పెంచుతున్న మొక్కలు



నల్లబెల్లి : పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దారు. పదోన్నతి పొంది, విద్యాభివృద్ధికి పాటుపడిన ఓ మండల విద్యాధికారికి మొక్కలంటే ప్రాణం. స్వదేశంతో పాటు విదేశాల్లో విత్తనాలు, మొక్కలను సేకరించి ఇంటి ఆవరణలో నాటి వాటి బాగోగులు చూసుకుని పర్యావరణ పరిరక్షణకు పాటుపడడం అలవాటుగా మార్చుకున్నారు. విధుల నుంచి రిటైర్డ్ అయినా ప్రవృత్తిని కొనసాగిస్తూ ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని బిల్‌నాయక్ తండాకు చెందిన మాలోత్ దేవా ఎంఈఓగా పదవీ విరమణ పొందారు. దేవాకు చిన్నప్పటి నుంచి మొక్కల పెంపకం అంటే ఎంతో ఆసక్తి. ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓగా విధులు నిర్వహించిన సమయంలో సహచర ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి పాఠశాలలు, గ్రామాలు, రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించడంలో ప్రధాన భూమిక పోషించాడు. అవి నేడు వృక్షాలుగా దర్శనమిస్తున్నాయి. మండల విద్యాశాఖ అధికారిగా రిటైర్డ్ అయినా అదే ఆసక్తితో తన ఇంటి ఆవరణలో 15 గుంటల స్థలంలో స్వదేశీ, విదేశాలకు చెందిన 180 రకాల పూలు, పండ్లు, వివిధ ఔషధ మొక్కలను నాటి సుందరంగా తీర్చిదిద్దారు.

మొక్కలంటే ప్రాణం



నాకు చిన్నప్పటి నుంచే మొక్కలంటే ప్రాణం .ఉపాధ్యాయుడిగా, హెచ్ఎంగా, ఎంఈఓగా పని చేసిన సమయంలో తోటి సహచరులతో కలిసి మొక్కలు నాటి సంరక్షించాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు, విద్యార్థులను చైతన్య వంతులను చేసి మొక్కలు పెంచేలా ప్రోత్సహించాం. ఎంఈఓగా రిటైర్డ్ అయిన తను ఆహ్లాదకరమైన వాతావరణం, మానసిక ప్రశాంతత కోసం తన ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలను పెంచుతు రక్షిస్తున్నాం. పచ్చదనం వల్ల కలిగే ప్రయోజనాలను భావితరాలను ఆలోచింప చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి.

- మాలోత్ దేవా, రిటైర్డ్ ఎంఈఓ

ఆంగ్లభాషపై మక్కువ పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుకుమారి

నర్సంపేట : విద్యార్థులు ఆంగ్ల భాషపై మక్కువ పెంచుకోవాలని ఏఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సుకుమారి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది మాట్లాడుతున్న భాష ఆంగ్లమని, తను కూడా డిగ్రీ స్థాయి నుంచి ఆంగ్లపై మక్కువ పెంచుకొని డిగ్రీలో సైన్స్ గ్రూప్ అయినప్పటికీ తర్వాత ఆంగ్లపై దృష్టి సారించినట్లు వివరించారు. గ్రామీణ విద్యార్థులు ఇంకా ఎక్కువ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఆంగ్ల భాష గొప్పతనం, షేక్‌స్పియర్ రచనలు, ఆంగ్లభాషపై చూపించిన ప్రభావాన్ని తెలిపారు. ఆంగ్ల విభాగాధిపతి ఎం.ఎం.కే.రహీముద్దీన్ మాట్లాడుతూ ఆంగ్లంలో నైపుణ్యం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చాన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొని జీవితంలో స్థిరపడ్డాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కందాల సత్యనారాయణ, తెలుగు విభాగం ఎస్.రజిత, హిందీ విభాగం గాయత్రి, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య, రాంబాబు, రాజీరు, భద్రు, సంధ్య, ఆర్.రుద్రాణి, పూర్ణచందర్, గణేష్, రమేష్, గ్లోరీ మాధవి, నిజాం, శ్రీనివాస్, భార్గవి, లక్ష్మి, దేవేందర్, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



మాట్లాడుతున్న సీడీపీఓ డెబోరా

రాయపర్తి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వర్ధన్నపేట ఐసీడీఎస్ సీడీపీఓ డెబోరా పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించగా తహసీల్దార్ ములకనూరి శ్రీనివాస్‌తో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్‌కుమార్, సూపర్‌వైజర్లు మాధవీలత, చంద్రకళ, మాధవి, నీరజ, విజయలక్ష్మి, లలిత, అంగన్‌వాడీ టీచర్లు ఐత కృష్ణవేణి, యాకూబీ, పద్మ, ఐత విజయరాణి, మంజుల, చంద్రకళ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల చరిత్రకు స్థూప చిహ్నం.!

- మనుగొండలో ఏర్పాటు చేసిన క్రైస్తవులు
- 1925లో గుంటూరు నుంచి వలసవచ్చిన పలు కుటుంబాలు



ఏర్పాట్లలో పాల్గొన్న స్వప్న, ఫాదర్లు, గ్రామస్తులు

గీసుకొండ : మండలంలోని మనుగొండకు వందేళ్ల క్రితం 1925లో ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా నుంచి పలు క్రైస్తవ కుటుంబాలు వలస వచ్చి స్థిరపడ్డారు.కాగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్ రెడ్డి -స్వప్న దంపతులు వందేళ్ల చరిత్రకు చిహ్నంగా ఉండేందుకు సొంతంగా రూ.2.30 లక్షలతో 35 అడుగుల ఎత్తు వంద వసంతాల (1925–2025) ఉత్సవ జ్ఞాపిక (ధ్వజస్తంభం)ను బుధవారం గ్రామంలోని చర్చి ఆవరణలో ఏర్పాటు చేయించారు. గ్రామానికి మొదటగా దుగ్గంపూడి జోజిరెడ్డి–ప్రకాశమ్మ దంపతుల కుటుంబం వచ్చిందని, ఆ తర్వాత అల్లం, గోపు ఇంటి పేర్లు ఉన్నవారు వచ్చి స్థిరపడ్డారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ బాసాని చిన్నపురెడ్డి, ఫాదర్ అల్లం ప్రతాప్‌రెడ్డిలు ప్రార్థన చేసి ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. జ్యోతి, గ్రామస్తులు దుగ్గిపాటి రాయపురెడ్డి, అల్లం మర్రెడ్డి, చర్చి పెద్ద దగ్గిపాటి థామస్‌రెడ్డి, నాయకులు వీరగోని రాజ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాసాని చిన్నపురెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సమాజంలోనూ ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన సంప్రదాయం ఉందని, జెరూసలేం, కేరళతో పాటు మన దగ్గరలోని పలు చర్చిల ఆవరణల్లో ఏర్పాటు చేస్తున్నారన్నారు. 'మనుగొండ' అంటే కొండల సమీపంలో ఉన్న గ్రామం అని, అందుకే పెద్ద శిలను ధ్వజస్తంభంగా మలిచి గ్రామ చరిత్రకు చిహ్నంగా అందించిన బాలకిశోర్‌రెడ్డి–స్వప్న దంపతులు అభినందనీయులని ఆయన తెలిపారు.

జాతి ఐక్యతకు ముందుకు రావాలి



నియామక పత్రాలు అందజేస్తున్న దేవేందర్

నర్సంపేట : జాతి ఐక్యత, అభివృద్ధికి ముదిరాజ్ యువత ముందుకు రావాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించగా దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సంపేట డివిజన్ మెపా కన్వీనర్‌గా ధోని చేరాలు, కో కన్వీనర్‌గా కొప్పు అశోక్‌ను నియమించి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ నాయకులను ఐక్యం చేసి త్వరలో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రతి డివిజన్ మెపా కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి పట్టణ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ధోని చేరాలు, కొప్పుల అశోక్‌లు మాట్లాడుతూ ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హంస విజయ్, భూస నరసింహారాములు, పొన్నం రమేశ్, బొజ్జ గణేష్, ఎడ్ల మధుకర్, నీరటి వీరస్వామి, పెండ్యాల స్వామి, మిట్టపల్లి శివ, నర్ర రాజు పాల్గొన్నారు.

మినరల్ వాటర్‌లో తోక పురుగులు



నెక్కొండ: మినరల్ వాటర్‌లో తోక పురుగులు ప్రత్యక్షమైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. స్థానికుడు పలుసం పూర్ణచందర్.. ఓ ప్లాంట్‌కు చెందిన క్యాన్ వాటర్ తీసుకున్నాడు. వాటర్‌ను స్టీల్ బేషన్‌లో పోసి పరీక్షించగా అందులో తోక పురుగులు కనిపించగా అవాక్కయ్యాడు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్లాంట్ల నిర్వాహకులు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట/పర్వతగిరి/గీసుకొండ : ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు,గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివ పిలుపునిచ్చారు. నర్సంపేటలోని 20, 21, 23, 24వార్డుల్లో బుధవారం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తోందని మండిపడ్డారు.బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామారావు, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, వాసం సాంబయ్య, పుల్లూరి స్వామి, పెండెం వెంకటేశ్వర్లు, పర్వతగిరి మండల రైతుబంధు మాజీ అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజు, మాజీ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య కనకదుర్గమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొమ్మ నారాయణరెడ్డి, సభ్యులు, వివిధ కులాల పెద్దలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాగా ఆలయ ఆవరణలో సీడీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన చేతిపంపును నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ఖానాపురం : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర వస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఐనపల్లిలో పద్మావతి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,320, కామన్ ధాన్యానికి రూ.2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. సన్న రకాలకు ప్రభుత్వం అదనంగా బోనస్ సైతం చెల్లించడంతో రైతుల్లో ఆనందం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గిరగాని నర్సయ్య, సుదర్శన్, రాజయ్య, లాల్‌సాహెబ్, చాంద్‌పాష, లింగిడి వెంకన్న, ల్యాదినేని ఎల్లయ్య, శ్రీను, దామోదర్‌రెడ్డి, వెంకటయ్య, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పహల్గాం ఉగ్రదాడి అమానుషం'



వర్ధన్నపేట: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



గీసుకొండ: ధర్మారంలో కొవ్వొత్తుల ర్యాలీ



సంగెంలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నర్సంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎంపీ సీతారాం నాయక్ తదితరులు



వర్ధన్నపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : జమ్మూ, కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అమానుషమని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఖండించారు. ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో పట్టణంలోని వరంగల్ రోడ్డు చౌరస్తా నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ వీఎం.జయుడు కోరారు. ఉగ్రదాడిలో మృతిచెందిన పౌరులకు నర్సంపేట మెడికల్ అసోసియేషన్ నివాళులర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

వర్ధన్నపేట : పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా బుధవారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల జాతీయ రహదారిపై బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చెంగల సురేష్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్‌రెడ్డి, కార్యదర్శి జడ సతీష్, పింగిళి సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

నల్లబెల్లి : కశ్మీర్‌లో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ సూచించారు. హిందూ ధార్మిక సేనా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించారు. దాడిని నిరసిస్తూ స్థానిక బస్టాండ్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పర్వతాలు, గుగులోత్ తిరుపతి, నాగపురి సాగర్, మార్త మార్కండయ్య, ప్రమోద్, కృష్ణస్వామి, రాంనర్సయ్య పాల్గొన్నారు.

ఉగ్రమూకలను తుదముట్టించాలి

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతిచెందిన పర్యాటకుల ఆత్మ శాంతించాలని బుధవారం రాత్రి బీజేపీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు మాట్లాడారు. బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు జాలిగపు ప్రసన్న రాంప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి

సంగెం : జమ్ము కశ్మీర్ ఉగ్రదాడిలో మృతిచెందిన పర్యాటకుల ఆత్మ శాంతించాలని బుధవారం రాత్రి మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు.మండల అధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు రహమతుల్లా, శేషాద్రి, జక్క చేరాలు, సతీష్, సమ్మిరెడ్డి, శ్యామ్, పవన్‌సాయి, కరుణాకర్, నరసింహాచారి, శేఖర్, రామస్వామి, గోపాల్, సారమ్మ, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



ఖానాపురం: గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో..



సంగెం: బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



పర్వతగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



నర్సంపేట: ప్రోగ్రెస్ కార్డులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నర్సంపేట : నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని చెన్నారావుపేట మండలం లింగాపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ అబ్బాస్‌సలీం తల్లిదండ్రులను కోరారు. లింగాపురంలో బుధవారం ఎడ్యుకేషనల్ స్టూడెంట్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఇంద్రకర్ణాకర్‌రెడ్డి, ఆర్.సురేష్, టి.రమణయ్య, ఎం.జయశ్రీ, పరమేశ్వర్, ఎస్.పద్మ, బి.వీరస్వామి, పీఎస్‌హెచ్ఎం సూరారపు భాస్కర్, సిబ్బంది ఓరుగంటి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతి పత్రాల అందజేత

నర్సంపేటలోని రామాలయం ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శోభ , ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రగతి పత్రాలు అందించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శోభ, అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ ఇప్పటి వరకు పిల్లల చదువుతో పాటు సంరక్షణ బాధ్యత తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, పద్మ, సీఆర్పీ సుధీర్, ఎండి.గౌసియా, ఆయా సునీత, పేరెంట్స్ మౌనిక, మహబూబీ, రమ, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

ఖానాపురం : విద్యార్థులు చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని హెచ్ఎం కాకాని అశోక్ అన్నారు. మండలంలోని మనుబోతులగడ్డ ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు వీరన్న, అశోక్, వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధర్మీ, అంగన్‌వాడీ టీచర్ కవిత, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంపూర్ణ వికాసానికి కృషి

పర్వతగిరి : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు పాక రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో బుధవారం రిజల్ట్స్ డేను తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు. ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెమోంటోలు బహూకరించారు. అనంతరం ప్రతి విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డును అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ఎ.మనోహర్, శాంతికిరణ్, పరశురాములు, రాధాకృష్ణకుమారి, రజిత, ఎం.భాస్కర్, మౌనిక, ఎం.రాజలక్ష్మి, బైరి తిరుపతి, ఎస్.రవీందర్, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడికి పంపించండి

సంగెం : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఎంఈఓ రాము తల్లిదండ్రులను కోరారు. బుధవారం మండలంలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయుడు త్యాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అనుష, అంగన్‌వాడీ టీచర్ సవిత నాయకుడు వాసం సాంబయ్య పాల్గొన్నారు.

బాధితులకు వీడీఎస్ చేయూత



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటకు చెందిన ఇంతల అశోక్, చరణ్‌లు ఇటీవల నర్సంపేట పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో బాధిత కుటుంబానికి విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ బాధ్యులు అండగా నిలిచారు. వీడీఎస్ అధ్యక్షుడు తోట రవి ఆధ్వర్యంలో రూ.1,00,500లను విరాళాలు సేకరించారు. వాటిని పోస్టాఫీస్‌లో కిసాన్ వికాస్ పాత్ర స్కీంలో డిపాజిట్ చేసి డాక్యుమెంట్లను బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. వీడీఎస్‌కు గ్రామస్తులంతా సహకారాన్ని అందించడం సంతోషకరమన్నారు.సొసైటీ ఫౌండర్ కృష్ణ, మాజీ అధ్యక్షుడు కత్తాల వెంకన్న, సురేందర్, జినుకల అశోక్, లక్ష్మినారాయణ, రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.